www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 12 జూన్ 2023

మెడికల్ పీజీ ఎంట్రన్స్‌లో సంతోష్‌కు 26వ ర్యాంకు

వెంకట సంతోష్

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన చీకట్ల వెంకట సంతోష్ జాతీయ స్థాయి మెడికల్ పీజీ ప్రవేశ పరీక్షలో ప్రతిభ చాటి 26వ ర్యాంకు సాధించాడు. రంగరాయ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ పూర్తి చేసిన సంతోష్ ఈ ఏడాది ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో ఐఎన్ఐసెట్-2023 రాశాడు. ఇటీవల విడుదలైన ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. ప్రధాన సెంట్రల్ యూనివర్సిటీ లో ఎండీ జనరల్ మెడిసిన్ చేస్తానని సంతోష్ తెలిపాడు. అమలాపురం పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకునిగా పనిచేస్తున్న చీకట్ల వెంకట నారాయణ కుమారుడు సంతోష్. ఆదివారం గౌతమ మహర్షి గో సంరక్షణ గోశాల ప్రతినిధులు, ప్రముఖులు అతనికి అభినందనలు తెలిపారు.

కానరాని కనీస వసతులు

- చాలీచాలని వేతనం
- అవస్థలుం పడుతున్న ఉపాధి కూలీలు

ప్రజాశక్తి-మామిడికుదురు

పెరుగుతున్న ధరలతో చాలీచాలని వేతనాలతో ఉపాధి కూలీలు అవస్థలు పడుతున్నారు. బతుకు తెరువు కోసం ప్రస్తుత పరిస్థితులలో వేసవి ఉష్ణోగ్రతలు గత 15 రోజుల నుంచి తీవ్రంగా ఉన్నా బతుకు జీవుడా అంటూ కూలి పనులకు వెళుతున్నారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం కొన్ని గ్రామాలలో తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నట్లు కనిపిస్తుంది. ఏడాదిలో 100 రోజులు పని దినాలు కల్పించే దిశగా అమలు చేయాల్సిన ఈ చట్టం అధికారులు నిర్లక్ష్యంతో తూట్లు పొడిచేలా కనిపిస్తోంది. గతంలో పని దగ్గర మెడికల్ కిట్స్ ఉండేవి. ప్రస్తుతం పని నిర్వహిస్తున్న ప్రాంతాలలో మెడికల్ కిట్లు కనిపించడం లేదు. గతంలో పని ప్రదేశం వద్ద టెంట్లు వేసి మజ్జిగ, తాగునీరు ఇచ్చేవారు. టెంట్లు లేక చెట్లు నీడ సేదదీరుతూ కూలీలు అవస్తువులు పడుతున్నారు. ఎవరికి వారు తాగునీరు తెచ్చుకుంటున్నారు. వేసవి ఉష్ణోగ్రతల నేపథ్యంలో పని ప్రదేశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉన్నా అందుకు సంబంధించి చర్యలు అధికారులు తీసుకోవడం లేదని పలువురు చెబుతున్నారు. మామిడికుదురు, అంబాజీపేట, పి.గన్నవరం మండలాలలో కొన్ని గ్రామాలలో మాత్రమే ఉపాధి పనులు జరుగుతున్నాయి.

ప్రస్తుతం ఖరీఫ్ సాగుకు సమాయాతం అవుచుండడంతో కాలువలు జంగిల్ క్లియరెన్స్, పూడికతీత, మట్టి రోడ్డు ఏర్పాటుతో ప్రజలకు ప్రయోజనకరమైన పనులు జరుగుతుండడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి కూలీలను వరిసాగు పనులకు అనుసంధానం చేయాలన్న రైతుల ప్రతిపాదనలు కార్యాచరణకు నోచుకోవడం లేదు. ఫలితం నాట్లు సమయంలో కూలీలు దొరకక యంత్రాలతో రైతులకు అవస్థలు తప్పడం లేదు. వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ఉపాధి హామీ పనులను వరి సాగుకు అనుసంధానం చేయాలని కౌలు రైతులు, రైతు సంఘాలు కోరుతున్నారు.

అప్పనపల్లిలో మట్టి రోడ్డు పనులు పరిశీలిస్తున్న ఎంఎల్ఎ, సర్పంచ్ లు (ఫైల్)

గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పన

ఉపాధి హామీ పనుల్లో అప్పనపల్లి మహాలక్ష్మి టెంపుల్ నుంచి శ్మశాన వాటికకు మట్టి రోడ్డు నిర్మించాం. ఉచ్చులవారి పేటలో రూ.2.58 లక్షల వ్యయంతో పాటు రేవులో పూడికతీత జంగిల్ క్లియరెన్స్ పనులు పూర్తి చేశాం. మట్టి రోడ్లు ఏర్పాటుతో రైతులకు వర్షాకాలంలో ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. **– గెడ్డం మంగాలక్ష్మి, సర్పంచ్, అప్పనపల్లి**

వంద రోజుల పని దినాలు కల్పించాలి

నిత్యావసర ధరలు విపరీతంగాప పెరిగాయి. పెరుగుతున్న ధరలు, తక్కువ వేతనాలతో ఉపాధి కూలీలు అవస్థలు పడుతున్నారు. జాబు కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ వంద రోజులు పని దినాలు కల్పించాలి. ఉపాధి కూలీలకు పని ప్రదేశాల్లో కనీస వసతులు కల్పించాలి. **– కొంబత్తుల బేబీ కుమారి, ఉపాధి కూలి**

పనిప్రదేశాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

ఉపాధి కూలీలు పని చేసే ప్రదేశాలలో మౌలిక సదుపాయాలైన తాగునీరు ఏర్పాటు చేయాలి. మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలి. టెంట్ లు ఏర్పాటు చేయాలి. అధికారులు ఉపాధి కూలీలకు కనీస వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నా. **–ఉప్పే రాంబాబు, ఉపాధి కూలి**

సమస్యల పరిష్కారంలో యుటిఎఫ్ కీలక పాత్ర

ఉపాధ్యాయ బృందానికి యుటిఎఫ్ స్వాగతం

ప్రజాశక్తి-ఆలమూరు

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో యుటిఎఫ్ కీలక పాత్ర పోషిస్తుందని పలువురు యుటిఎఫ్ నాయకులు అన్నారు. స్థానిక డాక్టర్ బొబ్బ జయశ్రీ జెడ్‌పి గర్ల్స్ హైస్కూల్లో నూతనంగా చేరిన ఉపాధ్యాయ బృందానికి యుటిఎఫ్ మండల అధ్యక్షులు అద్దరి శ్రీనివాసరావు, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు వైవివి.రమణ, సీనియర్ నాయకులు కెవిఆర్.బాపూజీలు ఆదివారం స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రణాళికలు రూపొందించుకుని తీర్చిదిద్దాలన్నారు. ఇందుకోసం యుటిఎఫ్ మండల శాఖ ఎప్పుడు అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. విద్యార్థులే బావి భారత పౌరులన్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించేలా హైస్కూల్‌కు నూతనంగా వచ్చిన ఉపాధ్యాయ బృందం బోధించాలని ఆకాంక్షించారు.

ఉపాధ్యాయులకుస్వాగతంపలుకుతున్న యుటిఎఫ్ నాయకులు

రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

ప్రజాశక్తి-రామచంద్రపురం

రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని కుటుంబ సంక్షేమ శాఖ రాష్ట్ర సంచాలకులు డాక్టర్ రామిరెడ్డి వైద్యసిబ్బందికి సూచించారు. ఆయన ఆదివారం ద్రాక్షారామ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో అందించే వైద్య సేవలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఏ విభాగంలో ఎన్ని మందులు సరఫరా అవుతున్నది వివరాలు పట్టికను ఏర్పాటు చేయాలని సూచించారు.అనంతరం ఆరోగ్య కేంద్రం లాబరేటరీలో చేస్తున్న వైద్య పరీక్షలు రక్త పరీక్షలు సీజనల్ వ్యాధుల్లో చేసే అవసరమైన కిట్లను పరికరాలను ఎప్పటికప్పుడు సిద్ధం చేసుకోవాలని ఆయన లేబరేటరీ సిబ్బందికి సూచించారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర వైద్యులు టి ఎస్ ఎస్. సందీప్ నాయుడు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రం పరిశీలిస్తున్న రాష్ట్ర సంచాలకులు రామిరెడ్డి

'గల్ఫ్ యువనేస్తం' సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-రాజోలు

గల్ఫ్ యువ నేస్తం సేవా సమితి చేస్తున్న సేవలు అభినందనీయమని రాష్ట్ర నెడ్ క్యాప్ డైరెక్టర్ పాటి శివకుమార్ అన్నారు. గత కొంతకాలం గా అనారోగ్యంతో బాధపడుతున్న మలికిపురం మండలం గుడిమెళ్ళంక, టి.సావరం గ్రామానికి చెందిన కడలి రాంబాబు కుమార్తె లక్ష్మీ ప్రసన్న వైద్య ఖర్చుల నిమిత్తం గల్ఫ్ యువ నేస్తం సేవా సమితి సమకూర్చిన రూ.27వేల ఆర్థిక సహాయాన్ని ఆదివారం రాష్ట్ర నెడ్ కాప్ డైరక్టర్ పాటి శివకుమార్ చేతులమీదుగా అందజేశారు. ఇటీవల గుండెపోటుతో మరణించిన శంగారపాడు గ్రామానికి చెందిన పాటి నరేంద్ర మృతి చెందాడు. బాధిత కుటుంబానికి అలాగే శ్రీ నేస్తం సేవా సమితి అధ్వర్యంలో మృతుడు నరేంద్ర పిల్లలకు పోస్ట్ ఆఫీస్ లో రూ.30 వేల ఫిక్స్ డిపాజిట్ చేసి వాటి తాలూకు పుస్తకాలను పిల్లలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రావి త్రిమూర్తులు, శ్రీ నేస్తం సేవా సమితి సభ్యులు దొంగ లక్ష్మీనరసింహస్వామి, బొక్క బాలకృష్ణ, మామిడిశెట్టి శ్రీనివాస్, మల్లుల పాటియ్య, చెల్లుబోయిన రామకష్ణ, కిషోర్, పండు, పెద్దిరాజు, చెల్లింగి జగన్, గ్రూప్ సభ్యులు గుబ్బల గోవర్ధన పద్మ కుమారి ,కడలి కష్ణార్జునుడు,దొంగ సత్తిబాబు పలువురు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

వ్యవసాయ వ్యర్థాలకు నిప్పు

ప్రజాశక్తి-రామచంద్రపురం

దాల్వా పండించిన రైతులు వరి చేలల్లో మిగిలిపోయిన వ్యర్థాలను తగలబెడుతున్నారు. అసలే వేసవికాలం ఎండ తీవ్రతతో పాటు ఉక్క బోత తో సతమతం అవుతున్నారు. సాయంత్రం నుంచి రాత్రి వరకు కాలుతున్న వ్యవసాయ వ్యర్థాల వల్ల విపరీతమైన ఏర్పడి ప్రయాణికులకు ఊపిరి ఆడడం లేదు. దీనితోపాటు విపరీతమైన కళ్ల మంటలు ఏర్పడడంతో ప్రయాణికులు ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. వ్యవసాయ వ్యర్థాలు తగలబెట్టడం వల్ల కాలుష్యం ఏర్పడుతుందని, వాతావరణం లో వేడి మరింత పెరుగుతుందని పొగ వల్ల ప్రజలకు ప్రయాణికులకు పలు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని రైతులకు ఎన్నిసార్లు చెప్పినా పెడచెవిన పెడుతున్నారు.

దీనిపై మండల వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు రైతులు పంట పొలంలోని వ్యర్థాలు తగలకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

శాంతకుమారికి ఘన సత్కారం

ప్రజాశక్తి - అంబాజీపేట

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సర్పంచ్ ల సమాఖ్య అధ్యక్షురాలిగా నియమితులైన మాచవరం సర్పంచ్ నాగాబత్తుల శాంతాకుమారికి టిడిపి నాయకలు శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం టిడిపి సీనియర్ నాయకులు వక్కలంక బుల్లియ్య ఆధ్వర్యంలో శాంతకుమారి దంపతులకు పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయి పదవులు అధిరోహించాలని బుల్లియ్య అభిలాషించారు. కార్యక్రమంలో చిక్కం పల్లం రాజు, ఉందుర్తి జ్యోతి, కొల్లి బాలరాజు తదితరులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

సర్పంచ్‌శాంతకుమారి దంపతులనుసత్కరిస్తున్న టిడిపి నాయకులు

లొల్లలాకుల నుంచి కట్టుంగ వెళ్లే రోడ్డులో మలుపు

ప్రమాదకరంగా మలుపు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

లొల్లలాకుల నుంచి కట్టుంగ వెళ్లే రోడ్డు లో మలుపు ప్రమాదకరంగా ఉంది. ఈ మలుపులో పంట కాలువ పై కల్వర్టు ఉంది కానీ ఈ కలవర్టుకు రక్షణ గోడలు లేకపోవడంతో ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందని వాహన చోదకులు భయపడుతున్నారు.ఆత్రేయపురం రావడానికి అంకంపాలెం నార్కెడిమిల్లి, కట్టుంగ గ్రామవాసులు ఈ రోడ్డు మీదుగానే ప్రయాణాలు సాగిస్తారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు కలగజేసుకుని ఈ కల్వర్టుకు రక్షణ గోడలు నిర్మించాలని కోరుకుంటున్నాను

అన్నదాన ట్రస్టుకు విరాళాలు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి వచ్చే యాత్రికులకు అన్నదానం నిర్వహించేందుకు ఏర్పాటుచేసిన అన్నదాన ట్రస్ట్‌కు పలువురు దాతలు ఆదివారం విరాళాలు అందజేశారు. ఖైరతాబాద్‌కు చెందిన బండారు సత్యవతి రూ..50,116, రాజమహేంద్రవరానికి చెందిన టి.వివేకానంద, సౌజన్య దంపతులు రూ.10, 116, కొత్తపేట మండలం వాడపాలెం చెందిన వివివి.సత్యనారాయణ, విజయలక్ష్మి దంపతులు రూ.10 వేలను ఆలయ చైర్మన్ రుద్ర రాజు రమేష్ రాజు, ఇఒ ఎం.సత్యనారాయణ రాజుకు అందజేశారు. దాతలకు స్వామివారి చిత్రపటాలను అందజేశారు.

కార్టూ'నిజం'



ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరాలు

ప్రజాశక్తి - యంత్రాంగం

గ్రంథాలయాల్లో నెలరోజుల పాటునిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరాలు ఆదివారంతో ముగిశాయి. వివరాలు ఇవి..

అమలాపురం స్థానిక ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో ఆదివారం వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మున్సిపల్ కౌన్సిలర్ కట్టోజి సన్నాయి దాసు పాల్గొని ప్రసంగించారు విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి ఈ శిబిరాన్ని విజయవంతంగా నడిపిన సత్యనారాయణమూర్తిని సన్మానించినారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. శ్రీ శ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షులు నల్లా నర్సింమూర్తి, గ్రంథాలయాధికారి జివిఆర్ఎస్‌హెచ్‌కె.వర్మ, నాగ వెంకట దుర్గా, ఆకుల భవాని తదితరులు పాల్గొన్నాం**మామిడికుదురు** వేసవి విజ్ఞాన శిబిరాలలో విద్యార్థులు తమ మేధస్సుకు పదును పెట్టడానికి దోహదపడతాయని ఈదరాడ హైస్కూల్ హెచ్ఎం సాయిబాబు అన్నారు. మామిడికుదురు శాఖ గ్రంథాలయంలో నెల రోజులు పాటు నిర్వహించిన వేసవిజ్ఞాన శిబిరం ఆదివారం నిర్వహించిన ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థు లకు ఆయన బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు శ్రీరామచంద్రమూర్తి, కుసుమ జయప్రద, గ్రంథాలయ అధికారి ఎకెవిఆర్.సూర్య నారాయణ, ఎదరాడ బిడిసి నిర్వాహకులు ఏరు బండి కన్నబాబు తదితరులు పాల్గొన్నారు. **ఆత్రేయపురం** ఆత్రేయపురం శాఖా గ్రంథాలయం లో విద్యార్థులకు నిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరాలు ఆది వారం ముగిశాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థు లకు గ్రామ సర్పంచ్ గడ్డం సుధా ప్రశంసా పత్రాలు బహుమతులను అందజేశారు. గ్రంథాలయ నిర్వాహకుడు తమ్మ నమశ్శివాయ తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** గతనెల 8న ప్రారంభమైన వేసవి విజ్ఞాన శిబిరాలు ఆదివారంతో ముగిశాయి. కపిలేశ్వరపురం శాఖా గ్రయావలయంలో గ్రంథాలయ అధికారి దానేటి శివకుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరాలు ముగింపు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాకా .శ్రీనివాస్ తదితరులు, పాల్గొన్నారు. వివిధ అంశాల్లో విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఎన్ఆర్ఐ విజయ చంద్ర పోటీల్లో గెలుపొందిన 5 గురు విద్యార్థులకు రూ.500 చొప్పున నగదు బహుమతులు అందజేశారు. విజయచంద్ర మాట్లాడుతూ గ్రంథాలయానికి ఫ్యాన్లు, కంప్యూటర్ అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ బొక్కా రాంబాబు గ్రంథాలయ పాలకురాలు డి.శివకుమారి, విద్యార్థులు, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు. **మండపేట** స్థానిక ఏడిద రోడ్డు లోని మండపేట శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి బాల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరాలు ముగింపు కార్యక్రమంలో విశ్రాంత గ్రంథాలయ అధికారి గట్టి రామారావు తదితరులు పాల్గొన్నారు. వివిధ అంశాల్లో విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. **ఉప్పలగుప్తం** పుస్తక పఠనం ద్వారా విద్యార్థులు విజ్ఞానం పెంపొందించుకుని ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని జెడ్పిటిసి గెడ్డం సంపదరావు అన్నారు. ఉప్పలగుప్తం, భీమనపల్లి శాఖా గ్రంథాలయల్లో ఆదివారం గ్రంథాలయ అధికారులు సలాది నాగేశ్వరరావు,నిమ్మకాయల శేషు కుమార్ ల అధ్యక్షతన వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు సభలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు బహుమతులు అందజేశారు. కార్యక్రమాలలో సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్, ఎంపిటిసి సభ్యులుదేశంశెట్టి నాగరత్నకుమారి, తాళ్ల లక్ష్మీనరసాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురంలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న సర్పంచ్,ఎన్ఆర్ఐ

మామిడికుదురు గ్రంథాలయంలోవిజేతలకు బహుమతుల ప్రదానం

అమలాపురం ప్రథమశ్రేణి శాఖ గ్రంథాలయంలో విజేతకు బహుమతి ప్రదానం

డిఎస్‌పితో రూట్ మ్యాప్ పరిశీలిస్తున్న దృశ్యం

వారాహి యాత్రకు అనుమతి కోసం వినతి

ప్రజాశక్తి-అమలాపురం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఈనెల 14న ప్రారంభమయ్యే పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర కు అమలాపురం నియోజకవర్గంలో సభకు అనుమతి ఇవ్వాలని డిఎస్‌పి అంబికా ప్రసాద్ ను ఆదివారం జనసేన అమలాపురం ఇంచార్జ్ శెట్టిబత్తుల రాజబాబు, పి ఏ సి సభ్యులు పితాని బాలకష్ణ లు కోరారు. ఈ నెల 20న రాత్రి అమలాపురంలో కి వారాహి యాత్ర ప్రవేశిస్తుందని జనసేన పార్టీ నాయకులు తెలిపారు. ఈ నెల 21న జరగబోయే రోడ్ షో అనంతరం గడియార స్తంభం సెంటర్లో జరుగు సభకు అనుమతి ఇవ్వాలని వారు కోరారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ దారులను వివరిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చేసే బాధ్యత తీసుకుంటామని డిఎస్‌పికి వారు ఇద్దరూ హామీ ఇచ్చారు.

బట్టీల్లో మగ్గిపోతున్న బాల్యం..

- ఇతర రాష్ట్రాల నుంచే అధికంగా వలసలు
- చర్యలు చేపట్టని కార్మిక శాఖ
- నేడు ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినం

పలకా బలపం పట్టి చదువులమ్మ ఒడి లో హాయిగా సాగాల్సిన బాల్యం... తట్ట బుట్టల మధ్య కర్కశంగా నలిగిపోతోంది. ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా... ఎంత మంది నేతలు మారినా బాలకార్మిక వ్య వస్థ మాత్రం ఇప్పటికీ సమాజాన్ని ఓ చీడలా పట్టి పీడిస్తూనే ఉంది. ఇదిలాగే కొనసాగితే భావి భారత పౌరులుగా ఎదగాల్సిన చిన్నారు లు కాస్తా నిర్వీర్యంగా తయారైపోతారు. నైపుణ్యాల లేమితోనీరసించి పోతారు.అధికారులు అప్పుడప్పుడు దాడులు చేసి కట్టడి చర్యలు తీసుకుంటున్నా... అది నామ మాత్రమే. నేడు ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రజాశక్తి ప్రత్యేక కథనం.

ప్రజాశక్తి-రాజోలు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఇటుక బట్టీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి, అమలాపురం, రావులపాలెం, కాకినాడ, రాజమహేంద్రవరం, పెద్దాపురం పట్టణాల్లో నిర్మాణం రంగం జోరు కొనసాగుతోంది. ఇటుకలకు విపరీతమైన డిమాండ్ ఉండటంతో జిల్లాలో మండపేట, పి.గన్నవరం, రావులపాలెం, రాజోలు చుట్టు పక్కల మండలాల్లో అక్రమంగా బట్టీలు నిర్వహిస్తోన్న వ్యాపారుల పంట పండుతోంది. ఆయా గ్రామాల్లో ఇటుక బట్టీల వ్యాపారం మూడు ఇటుకలు ఆరు కాసులుగా వర్ధిల్లుతోంది. ఇక్కడ ఇటుక బట్టీల వ్యాపారం పూర్తిగా జీరో మాయమైంది. ఎలాంటి అనుమతిలేకుండానే, విద్యుత్ కనెక్షన్లు తీసుకోకుండా దందాను దర్జాగా సాగించేస్తున్నారు. చెరువుల్లో అక్రమంగా మట్టిని తోడేస్తూ, వ్యవసాయ బావులకు ఉచితంగా అందజేస్తున్న విద్యుత్ కనెక్షన్ల ద్వారానే నీటిని వినియోగిస్తున్నారు. దీంతో అక్రమ వ్యాపారానికి ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న కరెంట్‌ను వాడుకుంటున్నట్లవుతోంది. మొత్తం జీరో వ్యాపారంగానే కొనసాగుతుండటం గమనార్హం. ఇటుక బట్టీల వ్యాపారానికి పోలీస్, రెవెన్యూ, ఇరిగేషన్, మైనింగ్ అధికారులకు పెద్ద మొత్తంలో ముడుపులు అందుతున్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి.

బట్టీల్లో బాల కార్మికులు

వందలాది ఇటుక బట్టీల్లో వేలాది మంది వివిధ రాష్ట్రాలకు చెందిన కార్మికులు పనిచేస్తున్నారు. బిహార్, ఒడిశా, మధ్య ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, మహారాష్ట్రల నుంచి కుటుంబ సమేతంగా వలస వచ్చి బట్టీల్లో పనిచేస్తున్న వారు ఉన్నారు. వీరి పిల్లల బాల్యం ఇటుక బట్టీల్లో మగ్గిపోతోంది. కార్మికుల పిల్లలు చదువులకు దూరమై బట్టీల్లో బాల కార్మికులుగా మారుతున్నారు. ఆ చిన్నారులను పనుల్లోకి తీసుకుంటే ఐదు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.2 లక్షల వరకు జరిమానా విధించాల్సి ఉన్నా ఎక్కడా అమలు కావడం లేదు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో నిర్వహింపపడుతున్న దాదాపు 1000ల పైచిలుకు గల 8000 మంది కార్మికులు పనిచేస్తుండగా, ఇందులో దాదాపు వెయ్యి మందికి పైగా బాల కార్మికులు పనిచేస్తున్నట్లుగా ఓ అంచనా. పొట్టకూటి కోసం ఇతర ప్రాంతాల నుంచి వచ్చి ఇటుక బట్టీల్లో పని చేస్తున్న కార్మికులకు రక్షణ సౌకర్యాలు కరువవుతున్నాయి. కార్మికులు పనులు చేసే స్థలంలోనే గూడారాలు ఏర్పాటు చేసుకుని నివసిస్తున్నారు. పనిచేసే చోట, రాత్రివేళ నిద్రిస్తున్న సమయంలో ఏదైనా ప్రమాదానికి గురైతే చికిత్స సౌకర్యాలు అందుబాటులో ఉండటం లేదు. ఇటుక బట్టీలను సందర్శించి అక్కడి పరిస్థితులను పర్యవేక్షించాల్సిన కార్మికశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని ప్రజా సంఘాల నాయకులు మండిపడుతున్నారు.

1000 పై చిలుకు బట్టీలు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 1000 పైచిలుకు బట్టీలను నిర్వహిస్తున్నట్లు ఓ అంచనా. ఒక్క మండ పేట, అయినవిల్లి, ముక్తేశ్వరం ప్రాంతాల్లో ఏకంగా 90కి పైగా ఇటుక బట్టీల నిర్వహణ జరుగుతోందంటే ఈ దందా ఏ స్థాయిలో జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. జాతీయ రహదారులకు ఆనుకుని ఉన్న పొలాలను లీజ్‌కు తీసుకుంటున్న వ్యాపారులు చెరువుల మట్టిని డంప్ చేసుకుంటూ పెద్ద ఎత్తున బట్టీలు పెడుతున్నారు.

ఇటుక బట్టీలో పనిచేస్తున్న బాల కార్మికురాలు

ఇవీ నిబంధనలు..

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇటుక బట్టీలు నిర్వహించాలంటే ముందుగా గ్రామ పంచాయతీ, భూగర్భ గనులు, కాలుష్య నియంత్రణ అధికారుల వద్ద నుంచి అనుమతులు పొందాలి. ప్రజల నివాస ప్రాంతానికి 1 కిలో మీటరు దూరంలో ఏర్పాటు చేయాలి. పంట పొలాలకు కనీసం వంద మీటర్ల దూరంలో ఉండాలి. ప్రధాన రహదారికి 200 మీటర్ల దూరంలో ఏర్పాటు చేయాలి. ఇటుకను కట్టెతో, ఇసుకతో మాత్రమే కాల్చాలి. ఇటుక కాల్చిన తర్వాత వచ్చే బూడిదని నిర్దేశిత ప్రాంతాలకు తరలించాలి. కానీ, బట్టీల యజమానులు ఈ నిబంధనలేవీ పాటించడం లేదు. ఇటుకలు కాల్చడానికి కర్ర, ఉనుక మాత్రమే వినియోగించాల్సి ఉండగా, ఇతర కంపెనీలకు కేటాయించిన సింగరేణి బొగ్గును కొందరు అక్రమంగా బట్టీలకు సరఫరా చేస్తున్నారు. వీరి అక్రమాలకు రెవెన్యూ, మైనింగ్, ఇరిగేషన్, పోలీస్ శాఖలకు సంబంధించిన అధికారులు సహకరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఇన్ని అక్రమాలు జరుగుతున్నా.. రైతులు, చుట్టు పక్కల ఆవాస గ్రామస్థుల నుంచి ఆయా శాఖల అధికారులకు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నా పట్టించుకోకపోవడం అధికారులపై వస్తున్న ఆరోపణలకు బలం చేకూరుస్తున్నాయి.

ప్లాస్టిక్. వ్యర్థాలతో నిండిన డ్రెయినేజీ

అధ్వానంగా పారిశుధ్యం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండల కేంద్రం ఆత్రేయపురం లో అపరిశుధ్యం తాండవిస్తుంది రజక పేట మేరకు వీధి అగ్రహారం డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో పాటు రంభా హెూటల్ సెంటర్ నుండి అగ్రహారం రావి చెట్టు వరకు ఉన్న మేజర్ డ్రెయినేజీ ప్లాస్టిక్. వ్యర్దలతో. నిండిపోయి మురుగునీరు ముందుకు వెళ్లే దారి లేక అక్కడి ప్రజలు అనే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా వారి పట్టించుకోవడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దుర్వాసన వెదజల్లే రోగాల బారిన పడుతున్నామని ఈ సమస్య పంచాయతీ పాలకవర్గం రాజకీయ నాయకులు చెప్పినప్పటికీ కూడా ఫలితం ఉండడం లేదంటూ మండిపడుతున్నారు ఉన్నతాధికారులు పారిశుధ్య నిర్మూలన పనులు చేపట్టి మురుగునీరు సక్రమంగా సాగేల చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నేరాలు ఘోరాలు

వ్యాన్‌ను బస్సు ఢీకొని ఒకరు మృతి
ఏడుగురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-గండేపల్లి

మురారి గ్రామ శివారులో ఆదివారం తెల్లవారుజామున జరిగిన ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. జున్నూరుపాలెం, పాడేరు మండలం భీమవరం చెందిన వారు తలుపులమ్మ లోవ గుడికి వెళ్లేందుకు వ్యాన్‌లో వెళుతున్నారు. మురారి గ్రామం టీ టైం వద్ద ఆగి ఉండగా హైదరాబాదు నుండి విశాఖపట్నం వైపు వెళ్లే టూరిస్ట్ బస్సు అతి వేగంతో పక్కనే ఆగి ఉన్న వ్యాన్‌ను ఢీకొని పొలాల్లోకి దూసుకెళ్లింది. దీంతో కుక్కల ఉమా సత్య సాయి (24) మృతిచెందగా మరో ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరందరూ ఒకే కుటుంబ సభ్యులుగా గుర్తించారు. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ గణేష్ కుమార్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి క్షతగాత్రులను రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మరణం

ప్రజాశక్తి-గోకవరం

కామరాజుపేటలో గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. కామరాజుపేట గ్రామానికి చెందిన బలిరెడ్డి వెంకటరమణ (35)ను ఆదివారం ఉదయం ఎల్లం చెరువు దగ్గరలో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో7 అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. గోకవరం ఎఎస్ఐ రాంబాబు నాయక్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

పేకాడుతున్న ఏడుగురు అరెస్టు

ప్రజాశక్తి-గండేపల్లి

మండలంలోని యల్లమల్లి గ్రామంలో పేకాడుతున్న ఏడుగురిని అరెస్టు చేసినట్టు ఎస్ఐ వై.గణేష్ కుమార్ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.17,900 నగదు, 52 పేక ముక్కలను సీజ్ చేశారు.

100 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - పెద్దాపురం

బెల్లపు ఊట ధ్వంసం

కాండ్రకోటలో ఆదివారం ఎస్ఇబి సిఐ కెవి.స్వామి ఆధ్వర్యంలో జరిపిన దాడుల్లో 100 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వై.నాగేంద్రకృష్ణ తెలిపారు. అనంతరం మర్లావ గ్రామంలో నిర్వహించిన పరివర్తన కార్యక్రమంలో సారా అనర్థాలపై అవగాహన కల్పించామన్నారు. ఈ దాడుల్లో సిబ్బంది పాల్గొన్నారు.

గుర్తు తెలీని మృతదేహం స్వాధీనం

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

కొమరగిరి పంచాయతీ పరిధిలో పంట కాలువలో గుర్తుతెలియని మృతదేహాన్ని ఆదివారం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతి చెందిన వ్యక్తికి సుమారు 60 సంవత్సరాల పైబడి ఉంటాయని, తెల్ల చొక్కా, గళ్ల లుంగీతో ఉన్నట్టు తెలిపారు.

'అట్టడుగుల వర్గాల కోసమే జనసేన'

ప్రజాశక్తి-గండేపల్లి

అట్టడుగుల వర్గాల కోసమే నిరంతరం జనసైనికులు శ్రమిస్తున్నారని పజనసేన పార్టీ రాష్ట్ర నాయకులు కోన తాతారావు, వద్రాణం మార్కండేయ బాబు అన్నారు. పాటంశెట్టి సూర్యచంద్ర ఆధ్వర్యాన ఉప్పలపాడులోని తమటం నాగేంద్ర గహంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలోద వారు మాట్లాడారు. జనసేన పార్టీ ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు సభలు నిర్వహిస్తుంటే, సిఎం వైఎస్.జగన్ సెక్షన్ 30 అమలులో పెట్టడం సరికాదని తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు జరక్కుండా పెట్టే సెక్షన్లు ప్రజల కోసం మమేకమై తిరుగుతున్న జనసేన పార్టీ గురించి పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. 14న కత్తిపూడి బహిరంగ సభ యథావిధిగా నిర్వహిస్తామని, దానికి నియోజకవర్గంలో ఉన్న మండలాల నుండి అధిక సంఖ్యలో జనసైనికులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోన శివ, మణిరత్నం, మర్రి శ్రీరామకష్ణ, సూరంపాలెం బాలు, రామకుర్తి నరసింహ, యరమళ్ల రాజు, కామరాజు, నల్లల శివ, అంకం ఓమ్ కష్ణ, అంకం సూరిబాబు, తిరణాల శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

ఎన్ని అడ్డంకులు కల్పించినా వారాహి యాత్రను అడ్డుకోలేరు

ప్రజాశక్తి - పెద్దాపురం

జనసేన నేత తలపెట్టిన వారాహి యాత్రను అడ్డుకోవాలని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం శతవిధాల ప్రయత్నిస్తుందని,వారాహి యాత్రను ఎవరు అడ్డుకోలేరని జనసేన పెద్దాపురం నియోజకవర్గ కోఆర్డినేటర్ పో తుల మహేష్ అన్నారు.ఆదివారం సాయంత్రం స్థానిక మున్సిపల్ సెంటర్లోని అంబేద్కర్ భవనంలో వారాహి యాత్ర పోస్టర్ ఆవిష్కరణ అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఈ యాత్రను అడ్డుకునేందుకు సెక్షన్ 30 అమలులోకి తేవటం అన్యాయమన్నారు.జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ తుమ్మల రామస్వామి (బాబు)మాట్లాడుతూ ఈ వారాహి యాత్రను విజయవంతం చేసేందుకు జనసేన నాయకులు,కార్యకర్తలు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో జనసేన నాయకులు పిట్టా జానకి రామయ్య,సుంకర కష్ణవేణి,కటారి శ్రీను,పెంకె వెంకటలక్ష్మి,ఒబ్బిలి శెట్టి గున్ని,పొలమరశెట్టి సత్తిబాబు,తుమ్మల ప్రసాద్,నాగబాబు,దొమ్మేటి వాసు,నామ సతీష్ తదితరులు పాల్గొన్నారు

పేదల సంక్షేమమే వైసిపి ధ్యేయం

ప్రజాశక్తి-మండపేట

పేదల సంక్షేమమే వైసిపి ప్రభుత్వధ్యేయమని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. మండపేటలో ఆదివారం ప్రముఖ వ్యాపారవేత్త నేమాని కృష్ణరాజశేఖర్ ఆధ్వర్యంలో టిడిపి నేత మేకా శ్రీనివాస్ తో పాటు నియోజకవర్గంలో టిడిపి, జనసేనల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎంఎల్‌సి తోట సమక్షంలో వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా స్థానిక సూర్య ఫంక్షన్ హాలులో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కులమత వర్గాలు రాజకీయాలకు అతీతంగా సిఎం జగన్ సాగిస్తున్న సంక్షేమ పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు.

ఖరీఫ్ సాగుకు అందుబాటులో ఎరువులు

ప్రజాశక్తి- రాజమ హేంద్రవరం ప్రతినిధి

ఖరీఫ్ సాగుకు జిల్లా రైతాంగం సిద్ధమవుతున్న విషయం విదితమే. జిల్లావ్యాప్తంగా 2.99,348 ఎకరాల రైతులు వివిధ వ్యవసాయ, ఉద్యాన పంటలు సాగు చేస్తున్నారు. అత్యధికంగా వరి సాగు జరుగుతోంది. మినుము, చెరకు, మిర్చి, వేరుశనగ, మొక్కజొన్న, కంది, పత్తి, పసుపు వంటి పంటలను ఖరీఫ్ సాగు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రైతులకు కావల్సిన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచినట్టు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్.మాధవరావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు సాగుకు శ్రీకారం చుట్టిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో జూన్ 1వ తేదీ నుంచే కాల్వలకు నీరు విడుదల చేసింది. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి మాధవరావు పలు వివరాలు వెల్లడించారు.

జిల్లాలో సాగువిస్తీర్ణం ఎంత.. ఎంత విస్తీర్ణంలో నార్లు వేశారు..

జిల్లావ్యాప్తంగా ఖరీఫ్‌లో వరి సాధారణ సాగు విస్తీర్ణం 78,769 హెక్టార్లుకు గాను మొత్తం 3,729 హెక్టార్లలో నార్లు వేశారు. ప్రధానంగా కొవ్వూరు, చాగల్లు మండలాల్లో 30 శాతం ఆయకట్టులో నారుమళ్లు పూర్తి చేశారు. నిడదవోలులో 20 శాతం, తాళ్లపూడి మండలం తిరుగుడుమెట్ట, పెద్దేవం, మలకపల్లి, రావూరుపాడు గ్రామాల్లో 10 శాతం ఆయకట్టులో నారుమళ్లు పూర్తయ్యాయి. గోదావరి

జిల్లా వ్యవసాయాధికారి మాధవరావు

పశ్చిమ డెల్టా కాలువకు నీరు విడుదల చేయడంతో ఉండ్రాజవరం, పెరవలి, నిడదవోలు మండలాల్లోనూ నారుమళ్లు పోసేందుకు రైతులు దమ్ములు చేస్తున్నారు. రాజానగరం, బిక్కవోలు, సీతానగరం మండలాల్లో కూడా నారుమళ్లు ప్రారంభమయ్యాయి. గోకవరం తదితర మెట్ట ప్రాంత మండలాల్లో దుక్కులు సిద్ధం చేసుకుంటున్నారు. వర్షాలు పడి కాస్త వాతావరణం చల్లబడిన తర్వాతే నారుమళు పోస్తారు.

ఎరువులు, విత్తనాలు జిల్లాలో ఎంత నిల్వలు ఉన్నాయి..?

అందుబాటులో ఎరువులు, విత్తనాలు ఖరీఫ్ సాగుకు అవసరమైన ఎరువులు, విత్తనాలను అధికారులు ఇప్పటికే రైతు భరోసా కేంద్రాల్లో సిద్ధంగా ఉంచాము. ఐరీఫ్‌లో వెయ్యి క్వింటాళ్ల విత్తనాలను ఏపి సీడ్స్ ద్వారా సరఫరా చేయాలని నిర్ణయించారు. దీనిలో ఇప్పటికే 400 క్వింటాళ్ల విత్తనాలను ఆర్‌బికెలోల సిద్ధంగా ఉంచారు. అన్ని రకాల ఎరువులు కలిపి 13,500 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉంచాము. జిల్లాలో అన్ని రకాలూ కలిపి 82 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరమని అంచనా వేశారు. రైతుల అవసరాలకు తగ్గట్లుగా దశల వారీగా నిల్వలు ఉంచనున్నాము.

మెట్టలో సాగునీటి సరఫరాకు ఎటువంటి చర్యలు తీసుకున్నారు.

జిల్లాలో అత్యధిక సాగుభూమి మెట్ట ప్రాంతంలోనే ఉంది. సుమారు 60 శాతం (1,77,927 ఎకరాలు) బోర్లపై, 18 శాతం గోదావరి డెల్టాలో, 11 శాతం చెరువుల కింద, మరో 11 శాతం ఎత్తిపోతల పథకాల పరిధిలో సాగు చేస్తున్నారు. జిల్లాలో 22,543 హెక్టార్లు మాత్రమే వర్షాధారంగా సాగవుతోంది. జిల్లావ్యాప్తంగా 15 ఎత్తిపోతల

పథకాలున్నాయి. బోర్లు ఉన్న ఆయకట్టులో కూడా కొంతమేర ఈ పథకాల ద్వారా సాగునీరు అందుతోంది. దీంతో సాగునీటి సమస్య తలెత్తే పరిస్థితి లేదు. గోదావరిలోనూ పుష్కలంగా జలాలుండటంతో డెల్టాలో సాగునీటికి ఇబ్బంది లేదు. పశ్చిమ డెల్టా కాలువలపై ఆధారపడి 54,600 ఎకరాలు సాగు చేస్తున్నారు. పెరవలి, రాజమహేంద్రవరం రూరల్, కడియంలో పాక్షికంగా కొన్ని గ్రామాలు గోదావరి డెల్టా పరిధిలో ఉన్నాయి. ధవళేశ్వరం ఆనకట్టకు చేరువలోనే ఉండడంతో ఈ మండలాల్లో నీటి ఎద్దడి సమస్యే ఉం డదు. మెట్ట ప్రాంతంలో చెరువుల ద్వారా 33,227 ఎకరాల్లో సాగు చేస్తున్నారు.

నారుమళ్లు వేసుకుందుకు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి.

మెట్టలో నారుమడి పోసుకుంటే 25 నుంచి 30 రోజులు పడుతుంది. ఎకరానికి 25 కిలోల విత్తనాలు సరిపోతాయి. నారుమడిలో సేంద్రియ ఎరువు చేసుకోవడం మంచిది. విత్తనాలు వేసే సమయంలో యూరియా రెండు కిలోలు, సూపర్ స్పేట్ 6,250 కిలోలు, పొటాషియం 1.7 కిలోల చొప్పున వేసుకోవాలి. 12 రోజుల తర్వాత యూరియా వేసుకుంటే సరిపోతుంది. భూమిలో, జింకు లోపం ఉంటే విత్తనం వేసిన పది రోజుల తర్వాత వారం వ్యవధిలో రెండుసార్లు లీటరు. నీటిలో 2 గ్రాముల జింకు సల్ఫేట్ కలిపి పిచికారీ చేసుకోవాలి. ఇప్పటికే రైతులు ముమ్మరంగా నారుమళ్లు పోస్తున్నారు.

యానాం వార్తలు

ట్రోఫీతో విజేత కెవిఆర్ జట్టు

క్రికెట్ టోర్నీలో కెవిఆర్ జట్టు విజయం

ప్రజాశక్తి-యానాం

స్థానిక మెట్టకూరు ప్రభుత్వ పాఠశాల క్రీడా మైదానంలో యానాం డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 2023 సియాచెం ట్రోఫీ, క్యాప్ టి-12 క్రికెట్ టోర్నమెంట్ రెండు ట్రోఫీలను కనకాలపేట కెవిఆర్ జట్టు సొంతం చేసుకుంది. ఈ మేరకు ఆదివారం నిర్వహించిన క్యాప్ టి-12 టోర్నమెంట్ ఉత్కంఠ భరితంగా సాగింది. ఫైనల్ మ్యాచ్లో మొదటిగా ఆడిన కెవిఆర్ కనకాలపేట జట్టు 12 ఓవర్లకి 97 పరుగులు చేయగా, తర్వాత బ్యాటింగ్ చేసిన అగ్ని లయన్స్ 76 పరుగులు చేసి రన్నర్ గా నిలిచింది.

ఈ మ్యాచ్‌లో కెవిఆర్ జట్టు ఘన విజయం సాధించి ట్రోఫీని గెలుచుకుంది. సియాచెం ట్రోఫీలో ద్వితీయ స్థానంలో రామ యూత్-ఎ, తతీయ స్థానంలో ఆర్‌వైసి జట్లు నిలిచాయి. విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్, ఎస్క్మి నూకరాజు, పిడబ్ల్యుడి ఎఇ నాగరాజు, ఐఆర్‌బి ఎస్ఐ అశోక్ విన్నర్, రన్నర్లకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు పంతగడ సుమన్ బాబు, రమేష్, సుబ్బారావు, ఏరుబండి సత్యం, చిట్టి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ గొల్లపల్లి అభినందన

యానాం డిస్ట్రిక్ట్ క్రికెట్ టోర్నమెంట్లో సీయాచెమ్-2023, క్యాప్ టి-12 సూపర్ లీగ్ టోర్నమెంట్ ట్రోఫీలను గెలుచుకున్న కనకాలపేట కెవిఆర్ జట్టును ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ అభినందించారు.రెండు ట్రోఫీలు గెలుచుకున్న సందర్భంగా తమ అభిమాన నాయకుడు ఎమ్మెల్యే అశోకుని కె.వి.ఆర్ టీం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ క్రీడాకారుల అభ్యున్నతి కోసం తాను ఎప్పుడు సహాయ సహకారాలు చేసేందుకు ముందు ఉంటానని హామీ ఇచ్చారు.

పరామర్శిస్తున్న ఎంఎల్ఎ అశోక్

చికిత్స పొందుతున్న వారికి పరామర్శ

తాళ్లరేవు బైపాస్ లో గత నెల 14న జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కాకినాడ మెడికవర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వెంకట్ నగర్‌కు చెందిన చింతపల్లి మంగాయమ్మను ఆదివారం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పరామర్శించారు. ఈ మేరకు ఆమె ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లను ఆరా తీశారు. అనంతరం అదే ఆసుపత్రిలో స్టంట్ వేయించుకున్న కనకాల పేటకు చెందిన అరదాడి అచ్చమ్మను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రపంచ పర్యావరణ దినోత్సవం ముగింపు

ప్రజాశక్తి-కాకినాడ

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యాన నిర్వహిస్తున్న ప్రపంచ పర్యావరణ దినోత్సవ వారోత్సవాలు 7వ రోజు ఆదివారం ముగిశాయి. కాకినాడ యుటిఎఫ్ హోమ్‌లో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.త్రిమూర్తులు అధ్యక్షతన జరిగిని ఈ కార్యక్రమంలో భాగంగా పర్యావరణం- జన విజ్ఞాన వేదిక దక్పోణం అనే అంశంపై రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు డాక్టర్ చల్లా రవి కుమార్ మాట్లాడారు. అనంతరం ప్రపంచ పర్యావరణ దినోత్సవ పోస్టర్లను ఆవిష్కరించారు. ఘంటసాల చైతన్య వేదిక, జన విజ్ఞాన వేదిక సంయుక్తంగా పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం ప్రకటించి బ్యానర్ ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.మురళి, రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాసరావు, రాష్ట్ర పర్యావరణ కమిటీ కన్వీనర్ కెవివి.సత్యానారాయణ, యూత్ కమిటీ కన్వీనర్ టి.సురేష్, కాకినాడ జిల్లా గౌరవాధ్యక్షుడు వి.సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు జిఎస్‌హెచ్‌పి.వర్మ, పి.రామచంద్రారెడ్డి, వుద్దండి గుణ, వెంకటేశ్వరరావు, వై.నానిబాబు పాల్గొన్నారు.


సదస్సులో మాట్లాడుతున్న రవికుమార్

ఎఫ్‌కె.పాలెంలో 4న రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-పిఠాపురం

ఈ నెల 14న ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా కొత్త సచివాలయం భవనం వద్ద నిర్వహించే రక్తదాన శిబిరంలో అందరూ పాల్గొని రక్త దానం చేయాలని చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకుడు రవికుమార్, ఎఫ్‌కె.పాలెం గ్రామ సర్పంచ్ ముమ్మిడి మహాలక్ష్మి శేఖర్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని ఎఫ్.కె.పాలెంలో శేఖర్ అధ్యక్షతన రక్తదానంపై యువతకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ చేయూత సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా జీవిస్తారన్నారు. మీరు ఇచ్చే రక్తం మరో ముగ్గురి ప్రాణాలను నిలుపుతుందని వివరించారు. రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి ఎంతగానో ఉపయోగ పడుతుందని చెప్పారు. ఈ సదస్సులో వెంపటాపు వెంకటేష్, ముమ్మిడి మణి, పెదిరెడ్ల చిట్టి, అనసూరి గోపి, లక్ష్మణ్, ముమ్మిడి శ్రీను, నరేంద్ర, రంగనాథం సతీష్, అడబాల కపానందం, స్వామి గణేష్, శివ శంకర్, కుక్కుటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మురుగునీటితోనే నారుమళ్లు

సాగునీరు అందక రైతులు ఇక్కట్లు

ప్రజాశక్తి-మండపేట

ముందస్తు వ్యవసాయ పనులలో భాగంగా ప్రభుత్వం ఇటీవల కాలువల ద్వారా సాగు నీరు విడుదల చేసినప్పటికి నేటికి పిల్లకాలువలు, పంట బోదులకు సాగునీరు అందకపోవడంతో వ్యవసాయ పనులు ముందుకు సాగడంలేదు. నారుమళ్లు వేసే సమయం దాటి పోతున్న తరుణంలో రైతులు ఆందోళన చెందుతున్నారు. తాపేశ్వరం లాకుల చెంతనే ఉన్న రామచంద్రుడు కాలువ కింద గొల్లపుంత, బూరిగపుంతలలో సుమారుగా 200 ఎకరాలను రైతులు వరి సాగు చేస్తున్నారు. సాగు నీరు అందకపోవడంతో డ్రెయిన్ నీటితోనే నారుమళ్లు వేసుకుంటున్నామని రైతులు చెబుతున్నారు. గత రబీ సీజన్‌లోను సాగునీరు అందక ఇబ్బందులు పడ్డామని రైతులు చెబుతున్నారు.

కాలువల పూడికే కారణం

ప్రధానంగా చెత్తా చెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలతో కాలువలు పూడికపోవడమే సాగు నీరు పారకపోవడానికి ప్రధాన కారణమని రైతులు అంటున్నారు. తొలకరి, దాళ్వా రెండు పంటలకు నిరంతరాయంగా సాగు నీరు అందించేందుకుగాను ప్రతి ఏడాది నీటి

డ్రైన్ నీటితో వేసిన ఆకుమడి

ప్రవాహానికి ఆటంకం లేకుండా కాలువలలో పేరుకుపోయిన బీడు, చెత్త తొలగింపుకు ప్రభుత్వం నిధులను కేటాయిస్తుంది. అయితే నేటికీ కాలువలకు సాగునీరు అందకపోవడం పూడికతీత పనులు జరగని నేపథ్యంలో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు త్వరితగతిన చర్యలు చేపట్టి సాగునీరు అందించి వ్యవసాయ పనులకు సహకరించాలని ఈ ప్రాంత రైతులు కోరుచున్నారు.

డ్రెయిన్ నీరే దిక్కు

డ్రెయిన్ చెంతనే ఉన్న రైతులు మురుగునీటితోనే నారుమళ్లు వేసుకుంటున్నారు.ఈ నీటి కారణంగా దురదలు, అంటువ్యాధులు వస్తున్నాయని పొలం పనులకు కూలీలు రావడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వ్యర్థాల తొలగింపునకు ప్రతిపాదనలు

ఈ విషయంపై ఇరిగేషన్‌శాఖ జెఇ నాగరాజును వివరణకోరగా కాలువలో గుర్రపు డెక్క తదితర వ్యర్థాల తొలగింపు కోసం ప్రతిపాదలను సిద్ధం చేశామన్నారు.

సాగు నీరు అందేలా చర్యలు చేపట్టాలి

కాలువల ద్వారా సాగునీరు రాకపోవడంతో నారుమల్లు పదును దాటుతుండడంతో మురుగునీరుతోనే నారుమళ్లు వేస్తున్నాము. డ్రెయిన్ నీటితో దురదలు, దద్దుర్లు, చర్మ వ్యాధులు వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుని పొలాలకు సాగునీరు అందించాలి.

-గనిశెట్టి గోవిందు, కౌలు రైతు, మండపేట

టిడిపి నేత, మాజీ ఎంపిపి రమేష్ మృతి

ప్రజాశక్తి - పెద్దాపురం

నివాళులర్పిస్తున్న ఎంఎల్ఎ చినరాజప్ప

కాండ్రకోట గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు, మాజీ ఎంపిపి గుడాల రమేష్ ఆదివారం మతి చెందారు. బ్రెయిన్ స్ట్రోక్‌తో పది రోజులుగా కాకినాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన మతి చెందారు. 2014 నుంచి 2019 వరకు పెద్దాపురం ఎంపిపిగా ఆయన సేవలందించారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. ఈ వార్త తెలిసిన వెంటనే పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ఆదివారం కాండ్రకోట వెళ్లి ఆయన స్వగహం వద్ద భౌతిక కాయానికి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు, టిడిపి నాయకులు కొత్తిం వెంకట శ్రీనివాసరావు, మొయిళ్ల కష్ణమూర్తి, ఎలిశెట్టి నాని, నూనె రామారావు, కందుల విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రాథమిక దశలోనే మలేరియాను గుర్తించడం మేలు

బోట్‌క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన

ప్రజాశక్తి-కాకినాడరూరల్

మాట్లాడుతున్న డాక్టర్ కుమార్ యాదవ్

దోమ కాటు ద్వారా సోకే మలేరియాను ప్రారంభ దశలోనే గుర్తిస్తే మెరుగైన చికిత్స అందించవచ్చని డాక్టర్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో మలేరియా వ్యతిరేక మాసోత్సవం పురస్కరించుకుని జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఆడ అనాలసిస్ దోమ కుట్టినప్పుడు దాని శరీరంలోని ప్లాస్మోడియం సూక్ష్మజీవులు కాలేయంలో వృద్ధి చెంది ఎర్ర రక్తకణాలను దెబ్బతీస్తాయని అన్నారు. చలి, జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పి, చాతిలో నొప్పి, దగ్గు, చెమటలు, వాంతులు, విరేచనాలు ,నీరసంగా ఉండటం ,ఆయాసం మలేరియా లక్షణాలని అన్నారు. దీని నివారణకు గాను ఇంటి పరిసరాల్లో దోమలు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. దోమతెరలు వినియోగించాలని డాక్టర్ కుమార్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, రేలంగి బాపిరాజు, రాజా తదితరులు పాల్గొన్నారు.

'గౌతమీ తీరం' కథా సంపుటి ఆవిష్కరణ

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడలోని శాస్త్రి కళాపీఠంలో ఆదివారం సాహితీస్రవంతి ఆధ్వర్యాన పెనుమాక రత్నాకర్ రచించిన గౌతమీతీరం కథా సంపుటిని ఆవిష్కరించారుర. నగర అధ్యక్షుడు మార్ని జానకిరామ్‌చ, డాక్టర్ జోస్యుల కష్ణబాబు ఆధ్వర్యాన నిర్వహించిన సభలో డాక్టర్ కాళ్లకూరి శైలజ, రత్నాజయ్ వక్తలుగా పాల్గొన్నారు. తొలుత మార్ని జానకిరామ్ మాట్లాడుతూ గౌతమీతీరం కథాసంపుటిలోని కథలన్నీ గోదావరి నది చుట్టూ అల్లుకొన్న బతుకు చిత్రాలని చెప్పారు. కష్ణబాబు మాట్లాడుతూ చక్కటి శైలి, కథనంతో పాఠకుల మనసు గెలిచిన రచయిత రత్నాకర్ భవిష్యత్తులో గొప్ప కథకునిగా స్థానం సంపాదిస్తారన్నారు. కాళ్ళకూరి శైలజ మాట్లాడుతూ కథాంశంగా ఎన్నుకొన్న వస్తువు పట్ల సమగ్ర సమాచారం కలిగిన రచయిత కథను ఆసక్తిగా మలిచి, పాఠకులను రంజింప చేయుటలో కృతకత్యులయ్యారని పేర్కొన్నారు. రత్నాజయ్ మాట్లాడుతూ రచయిత తనపై పడిన ఇతర రచయితల ప్రభావాన్ని తొలగించుకుని తనదైన ముద్రతో తెలుగు కథా సాహిత్యంలో తన చేవ్రాలును లిఖించుకోవాలని కోరారు.

పాల్గొన్న ప్రముఖులు

CHANGE OF NAME

I, MANOJAVA DATTATREYA SARMA KUCHI (Old Name) S/o. Kuchi Krishna Prasad, H.No 8-4-12, Machiraju Street, Annabattula lane, Amalapuram, Dr.Br.Ambedkar Konaseema District, Andhra Pradesh-533201, Here by declare that I have changed my name as **MANOJ SHARMA KUCHI (New Name)** for all future purposes.

దస్తావేజులు పోయినవి

నా భార్య అయిన వ్యాసం (లేటు) కనకరత్నంకు చెందిన ది. 11-01-1993, ద.నెం.57/1993 మరియు 58/1993 ర్లు గల రెండు రిజిస్టర్డు క్రయ దస్తావేజులు ది.28-05-2023 సం॥రం తేదీన పిఠాపురం మా ఇంటి నుండి రామా టాకీస్ సెంటర్‌లో జిరాక్సు సెంటర్‌కు జిరాక్సు తీసుకొను నిమిత్తం పై తెలిపిన రెండు ఒరిజినల్ దస్తావేజులను కవరులో పెట్టుకొని వెళ్ళుచుండగా జిరాక్సు సెంటర్ దగ్గరకు వచ్చి చూసుకొనుసరికి దారిలో ఎక్కడో పడిపోయినవి. చుట్టు ప్రక్కలా ఎంత వెదికినను కనిపించలేదు. దొరికిన వారు ఈ క్రింది అడ్రసుకు అందజేయగలరు.

ఎస్.ఎ. మొహిద్దీన్
తండ్రి: మస్తాన్ అలీ, డో.నెం.4-3-101/15 రు, వీవర్స్‌కాలనీ, లయన్స్‌క్లబ్ కళ్యాణ మండపం దగ్గర పిఠాపురం. సెల్: 93470 26453

మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా జడ్జి కోర్టు వారి దివ్య సముఖమునకు :: అమలాపురం
O.S.No. 24/2022

బిట్వీన్:
ఈరెళ్ళ సరస్వతి వగైరాలు ...వాదులు
అండ్
కుంచె నాగమణి @ మంగయమ్మ వగైరాలు ...ప్రతివాదులు

పేపరు ప్రకటన

4వ ప్రతివాది: గూడపాటి విజయ శేఖర్, తండ్రి: నరశింహమూర్తి, హిందువు, కూలీ, ర్యాలి గ్రామము, ఆత్రేయపురం మండలం, డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.

పై నెంబరు దావాలో ఓ.ఎస్.నెం. 24/2022లో 4వ ప్రతివాది అయిన మీకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపిననూ మీకు అమలు జరిగియుండలేదు. శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం 4వ ప్రతివాది అయిన మీకు పేపరు ప్రకటన వేయమని ఆర్డరు పాస్ చేసియున్నారు. వాయిదా **ది.16-06-2023వ తేదీన వాయిదా అయి ఉన్నది. 4వ ప్రతివాది అయిన మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని శ్రీ కోర్టు నందు హాజరు కావలెను.** లేనిచో పరోక్షముగా తీర్మానితులు అవుదురు.

వాయిదా : 16-06-2023
సమయం : 10:30 ని॥లకు

శ్రీ కె.మల్లపరాజు
శ్రీ కె.ఎస్.శ్రీరామ్
అడ్వకేట్స్, అమలాపురం.

మహారాజశ్రీ అమలాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
H.M.O.P.No. 172/2019

బిట్వీన్:
కోట మణి కుమారి, భర్త: పుల్లారావు, వ॥ 32 సం॥లు, గృహిణి, పసుపల్లి గ్రామం, అంబాజీపేట మండలం, డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా. ...వాది
అండ్
కోట పుల్లారావు, తండ్రి: సత్యనారాయణ, వ॥ 42 సం॥లు, ఇంజనీర్, డో.నెం. 11-81, కోటవారి పేట, పుల్లేటికుర్రు, అంబాజీపేట మండలం, డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా. ...ప్రతివాది

పై నెంబరు కేసులో వాది Decree Set Aside చేయమని పిటీషన్లు ఐ.ఎ.నెం. 623/2022, ఐ.ఎ.నెం. 624/2022 దాఖలు చేసినారు. కోర్టు వారు ఉత్తర్వుల ప్రకారం ప్రతివాదికి నోటీసు జారీ చేసిననూ అవి అమలు కానందున శ్రీ కోర్టు వారు ఉత్తర్వుల ప్రకారం ఐ.ఎ.నెం. 623/2022, ఐ.ఎ.నెం. 624/2022 పిటీషన్లు ది.30-06-2023 తేదీన శ్రీ అమలాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో విచారణకు ఉన్నది. అందువలన రెస్పాండెంటు **ది.30-06-2023 తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు అమలాపురం సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా కాని హాజరు అయ్యి అభ్యంతరములు తెలియపరచుకోవచ్చును.** లేనిచో పై పిటీషన్లు మీ పరోక్షమున తీర్మానించబడును.

పెయ్యల సత్యనారాయణ
అమలాపురం, అడ్వకేట్, అమలాపురం.
05-6-23. సెల్: 99514 50225